
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
విజయనగరం
జిల్లా వార్తలు
ఆదివారం 28 జూలై 2024



ఎందుకలా?

వ్యవసాయ శాఖ మండల స్థాయి అధికారులు వరి నాట్లకు సంబంధించి ఇచ్చి తప్పైన లెక్కలు ఇవ్వనట్లు తెలిసింది. వ్యవసాయ శాఖకు పంపించిన వరి నాట్ల విస్తీర్ణం ప్రకారం ఇ-క్రాప్ నమోదు చేయాల్సి రావడంతో పని ఒత్తిడి తగ్గించు కొనేందుకు వరి నాట్లు పడిన విస్తీర్ణాన్ని తక్కువగా చూపిస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి. ● గత ఏడాది ఈ సమయానికి వర్షాలు పెద్దగా లేవు. ఆగస్టు నెలా ఖరువరకు వర్షాలు పడకపోవడంతో వరి ఆకు ఎండిపోయింది. పొలాలు బీటలు వారి కనిపించేవి. తీరా పంట చేతికి వచ్చే సమయంలో తుపాన్ రావడంతో ఆ కాస్త పంట కూడా నీట మునిగింది. ఇవన్నీ దిగుబడిపై ప్రభావం చూపాయి.

ఖరీఫ్ ఆశాజనకం

- ముసురుతో నిండిన నీటి వనరులు
- జిల్లాలో ఇంతవరకు 6,209 హెక్టార్లలో వరినాట్లు
- అత్యధికంగా సంతకవిటి మండలంలో ఉబాలు
- గత ఏడాది ఇదే సమయానికి 3,981 హెక్టార్లలో మాత్రమే నాట్లు

ఖరీఫ్ ఆశాజనకంగా మారింది. కొద్దిరోజులుగా ముసురుపట్టి చెరువులు నిండుతున్నాయి. రిజర్వాయర్లలో భారీగా నీటి నిల్వలు చేరాయి. వారంరోజుల కిందటి వరకు ఎలా ముందుకెళ్లాలో తెలియని పరిస్థితులో ఉన్న రైతులు మారిన వాతావరణంతో ధీమాగా పొలంబాట పట్టారు. దాదాపు జిల్లా అంతా ఉబాలు ఊపందుకున్నాయి. ఎటు చూసినా చెరువులను తలపిస్తున్న పొలాల్లో వరుసగా వేసిన నాట్లే కనిపిస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల ఉబాలు కొనసాగుతున్నాయి. ఇంతవరకు 6,209 హెక్టార్లలో వరినాట్లు పడ్డాయి. గత ఏడాది ఈ సమయానికి 3,981 హెక్టార్లలో మాత్రమే నాట్లు వేశారు.

-శృంగవరపుకోట



వర్షాలకు ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. శుక్రవారం నాటికి 6,209 హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. 4,180 హెక్టార్లలో ఉడుపులు (వరి నారు ఉడవడం), 1998 హెక్టార్లలో ఎద పద్ధతిలో వరి (పొలంలో వరి విత్తనాలను జల్లి పండించడం)పంట సాగవుతున్నట్లు వ్యవసాయ శాఖ లెక్కేసింది. అయితే క్షేత్ర స్థాయిలో ఇంతకు మించి ఉబాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు శృంగవరపుకోట మండలంలో 4044 హెక్టార్లలో వరి సాగులో ఉంది. ఎద, ఉడుపు పద్ధతిలో కలిపి కేవలం 40 హెక్టార్లలో వరినాట్లు పడినట్లు జిల్లా వ్యవసాయ శాఖకు నివేదిక పంపించారు. వేపాడ మండలంలో 3,569 హెక్టార్లకు గాను 13 హెక్టార్లు, ఎల్.కోట మండలంలో 3,802 హెక్టార్లకు కేవలం 3హెక్టార్లులో ఇలా ప్రతి మండలంలోనూ పడిన వరినాట్లు కంటే తక్కువ చేసి చూపుతున్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు పల్లెల్లో ఖరీఫ్ సాగు ఆశాజనంగా సాగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ లెక్కలు లేవు.

● నాట్లు వేసే పద్ధతిలో కూలీల అవసరం ఎక్కువవుతుంది. వరి విత్తనాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా పొలంలో కొంత భాగాన్ని దున్నాలి. ఆ తరువాత పెరిగిన వరి నారును తీసేందుకు, దీన్ని తిరిగి పొలాల్లో ఉడిచేందుకు కూలీలు భారీగా అవసరం. ఈ ఖర్చును రైతు భరించలేని పరిస్థితి ఉంటోంది. అలా కాకుండా వరి విత్తనాలను పొలంలో జల్లే ఎద పద్ధతిలో కూలీల అవసరం ఉండదు. ఖర్చుతగ్గుతుంది. అయితే వరి నాట్లు ద్వారా వచ్చే దిగుబడికి, ఎద పద్ధతిలో పండించే పంట దిగుబడికి మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఎకరా పొలం వద్ద రెండు నుంచి మూడు బస్తాలు ఎద పంటలో తక్కువ వస్తుందని రైతులు చెబుతున్నారు. ఉడుపు పద్ధతిలో కూలీలపై పెట్టే ఖర్చుకు ఇది సరిసమా నమవుతుందంటున్నారు. అయినప్పటికీ అన్నదాత వరి నాట్లుకు (దమ్ముపట్టి ఉడవడం) అలవాటు పడ్డాడు. ఎద వైపు మళ్లించేందుకు వ్యవసాయ శాఖ ప్రయత్నిస్తోంది. గ్రామాల్లో అవగాహన కల్పిస్తోంది. దీనికి తోడు అతివృష్టి, అనావృష్టికి ఎద పంట తట్టుకుంటుంది. జిల్లాలో వంగర మండలంలో ఇంతవరకు అత్యధికంగా 384 హెక్టార్లలో ఎద పద్ధతిలో పంట వేశారు. కేవలం 10 హెక్టార్లలో మాత్రమే ఉడుపు పద్ధతిలో వరి నాట్లు పడ్డాయి.

● జిల్లా వ్యాప్తంగా ఉడుపు, ఎద కలిపి సంతకవిటి మండలంలో 1142 హెక్టార్లలో అత్యధికంగా వరి నాట్లు పడ్డాయి. నెల్లిమర్ల, భోగాపురం మండలాల్లో కనీసం హెక్టారు పొలంలో కూడా వరి నాట్లు పడకపోవడం గమనార్హం. అత్యల్పంగా పూసపాటి రేగ మండలంలో హెక్టారు పొలంలో మాత్రమే వరి నాట్లు వేశారు.

ఈ నెల (జూలై)లో డివిజన్ల వారీగా వర్షపాతం

డివిజన్	పడింది	పడాల్సింది	తేడా (శాతం)
విజయనగరం	204.2	136.8	49.3 (అధికం)
చీపురుపల్లి	242.5	153.2	58.3 (అధికం)
బొబ్బిలి	194.7	139	40.1 (అధికం)

● జిల్లాలో అన్ని పంటలు కలుపుకోని 1,19,782 హెక్టార్లు సాగుభూమి వుంది. ఇందులో 90,058 హెక్టార్లులో వరి పంటను సాగు చేస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో ఈ సమయానికి 3,981 హెక్టార్లులో వరి పంట సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కలను బట్టి తెలుస్తోంది. ఈ ఏడాది అంతకు రెట్టింపులో ఖరీఫ్ సాగు మొదలైంది.

టోల్‌గేట్‌పై ఉద్యమం

- ఇక్కడొద్దంటూ డిమాండ్
- నిరసనలు తెలియజేస్తున్న ప్రజలు
- ఏర్పాటుపై అనుమానాలు
- గత పాలకులకు మామూళ్లు అందినట్టు విమర్శలు
- 30న మహాధర్నాకు సన్నద్ధమవుతున్న ప్రజలు



వివాదాస్పదంగా మారిన జొన్నాడ సమీపంలోని టోల్‌గేట్

విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్లే రహదారిలో జొన్నాడ సమీపంలోని బోడమెట్టపాలెం వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్ వివాదాస్పదమైంది. టోల్‌గేట్‌ని ఎత్తివేయాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎన్‌డీఏ కూటమి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సైతం కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశారు. అదే విధంగా జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు జిల్లా, పట్టణ పౌర సంక్షేమ సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు కూడా దీనిపై దశలవారీ ఆందోళన చేస్తున్నాయి. ఈ నెల 30న టోల్‌ప్లాజా వద్ద మహాధర్నాకు పిలుపునిచ్చాయి.

విజయనగరం (ఆంధ్రజ్యోతి): జీవోలో పేర్కొన్న నిబంధనల ప్రకారం టోల్‌గేట్ చెల్లూరు- గొట్లాం బైపాస్ రోడ్డుపై ఏర్పాటు చేయాల్సి ఉంది. అక్కడ వాహనాల సంఖ్య ప్రస్తుతం చాలా తక్కువగా ఉండడం.. మరో రెండు, మూడేళ్ల అయితే గాని పెరిగే అవకాశం లేదని గుర్తించిన టోల్‌గేట్ నిర్వాహకులు గత పాలకులను ప్రసన్నం చేసుకుని టోల్‌గేట్ స్థలం మార్చినట్లు సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. సామాన్య, మధ్యతరగతి వారు ప్రయాణించే ఆర్టీసీ బస్సులపై కూడా ఈ టోల్‌గేట్ ప్రభావం పడుతోంది. టోల్ చార్జీని వసూలు చేస్తున్నారు. కాగా టోల్‌గేట్ ప్రారంభానికి ముందురోజు జూలై1న లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అయినా లెక్క చెయ్యని నిర్వాహకులు జూలై 2 నుంచి టోల్‌గేట్ ప్రారంభించి.. టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు.

ఇవీ నిబంధనలు

జాతీయ రహదారుల్లో టోల్‌గేట్ ఏర్పాటు నిబంధనల ప్రకారం పార్కింగ్ స్థలం ఉండాలి. విస్తృతమైన లైటింగ్ వుండాలి. రోడ్లు విశాలంగా వుండాలి.. ఇవేమీ లేకుండా టోల్‌గేటు ఏర్పాటు చేసేశారు.. ఈ నిబంధనలు పక్కాగా వున్న ప్రాంతం చెల్లూరు-గొట్లాం బైపాస్‌ను వదిలేసి బోడమెట్టపాలెం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారు.. దీనిని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా తీవ్రస్థాయిలో వ్యతిరే కిస్తున్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకువెళ్లారు. మరోవైపు దీనిపై ప్రజా సంఘాలు రోజురోజుకూ నిరసన స్వరాన్ని పెంచుతున్నాయి. ఈ నెల 30న జరగనున్న మహాధర్నాలో ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు.

● టోల్‌గేట్ మార్పు వెనుక పెద్ద తతంగమే నడిచిందని తెలుస్తోంది. జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్యనాయకుడితో పాటు వారి కుటుంబ సభ్యులు, కొంతమంది ప్రజాప్రతినిధులకు కూడా భారీగా ముడుపులు అందడంతో జీవోను తుంగలోకి తొక్కి, విశాఖ-విజయనగరం మార్గం మధ్యలో ఏర్పాటు చేశారనే విమర్శలు బహాటంగానే వినిపిస్తున్నాయి.



దేవస్థానం ఎదురుగా ఆక్రమిత స్థలంలో ఉన్న దుకాణాల సముదాయం

దేవుడి స్థలాన్నీ వదలరా?

- రామతీర్థం ఆలయ స్థలంలో ఏళ్లుగా దుకాణాలు
- పెరుగుతున్న ఆక్రమణలు.. భక్తులకు ఇబ్బందులు
- తాజాగా దృష్టిసారించిన దేవస్థానం అధికారులు
- రెవెన్యూశాఖకు దేవస్థానం ఈవో లేఖ

రామతీర్థం దేవస్థానం చుట్టూ ఉన్న స్థలాన్ని దుకాణదారులు ఇష్టానుసారంగా ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. ఏటా వీరి సంఖ్య పెరుగుతోంది. ఆలయ స్థలం తరుగుతోంది. పర్యవసానంగా జాతర, యాత్రలు, కల్యాణోత్సవాల సమయంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవస్థానం అధికారులు ఇంత కాలం చూసీచూడనట్లు వ్యవహరించారు. సమస్య జఠిలమవుతుండడంతో ఆలయ స్థలం సరిహద్దులు గుర్తించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు ఈవో ఇటీవల రెవెన్యూ అధికారులకు లేఖ రాశారు. సరిహద్దులు గుర్తించేందుకు ప్రస్తుతం సర్వే జరుగుతోంది. ఆక్రమణల స్థలాల్లో ఉన్న దుకాణాలను తొలగిస్తే దేవస్థానం సుందరీకరణ పనులకు, భక్తులకు రెండింటికీ ప్రయోజనకరంగా ఉంటుందని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు.

నెల్లిమర్ల, జూలై 27: రామతీర్థం రామస్వామి ఆలయం చుట్టూ నానాటికీ ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఒకరిని చూసి మరొకరు గుట్టుగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల భక్తులు ఆలయం చుట్టూ తిరిగేందుకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆక్రమణలను కట్టడి చేయకపోతే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉందని దేవస్థానం అధికారులు భావించారు. ఆక్రమణలపై సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఈవో వై.శ్రీనివాసరావు లేఖ రాయడంతో రెవెన్యూ, సర్వే అధికారులు చర్యలు ప్రారంభించారు. ప్రాథమికంగా నిర్వహించిన సర్వేలో దేవస్థానం చుట్టూ సర్వే నం.43లో 12.09 ఎకరాలు ఉండగా ఆలయందే 3.30 ఎకరాలు ఉన్నట్లు అంచనాకు వచ్చారు. ఆలయానికి తూర్పున సుమారు 30 మీటర్ల దూరం వరకు, దక్షిణాన సుమారు 200 మీటర్ల వరకు, పశ్చిమాన సుమారు 500 మీటర్ల వరకు, ఉత్తరాన 20 మీటర్ల దూరం వరకు ఆలయ స్థలం ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. తూర్పున దుకాణాలతో పాటు కొన్ని ఇళ్లు కూడా దేవస్థానం భూముల్లోనే ఉన్నట్లు గుర్తించారు.

● విజయనగరం రెవెన్యూ డివిజినల్ అధికారి ఎంవీ సూర్యకళ ఇటీవల ఇక్కడకు వచ్చి భూముల గురించి వాస్తవాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే అధికారులు చెప్పిన సమాచారం మేరకు తొలుత దుకాణాలను తొలగించేందుకు చర్యలు ప్రారంభించాలని తహసీల్దార్ ధర్మరాజుకు మౌఖికంగా ఆదేశించినట్లు సమాచారం. రెండో దశలో ఇళ్ల సంగతి చూద్దామని సూచించినట్లు భోగట్టా.

● దేవస్థానం భూమిని ప్రత్యేకంగా సబ్ డివిజన్ చేయాలని ఈవో వై.శ్రీనివాసరావు ఇప్పటికే కలెక్టర్, జేసీకి లిఖిత పూర్వకంగా విన్నవించారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ ఉన్నతాధికారులు చర్యలు ప్రారంభించారు. సర్వే అధికారులు సరిహద్దులు గుర్తించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తే సబ్ డివిజన్ చేసేందుకు జేసీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా దుకాణాలు తొలగిస్తే తామంతా ఉపాధి కోల్పోతామని దుకాణదారులు అధికారులను వేడుకుంటున్నట్లు తెలిసింది.

ఆ ఘటనతోనే కదలిక

దేవస్థానం పరిధిలోని శివాలయానికి సమీపంలో ఒక వ్యక్తి దుకాణం కోసం శాశ్వత ప్రాతిపదికన షెడ్ నిర్మించడంతో ఈవో శ్రీనివాసరావు ఆ నిర్మాణాన్ని నిలువరించేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఆ దుకాణదారుతో పాటు అయన మద్దతుదారులు ఈవోపై ఎదురుదాడికి దిగారు. ఈ పరిణామంతో ఈవో శ్రీనివాసరావు ఆక్రమణల విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. రెవెన్యూ సర్వే అధికారులకు లేఖరాశారు.



పర్యటిస్తున్న ఆర్డీవో సూర్యకళ(ఫైల్)

సర్వే చేయాలని కోరాం

రామతీర్థం దేవస్థానం స్థలం ఎంత ఉందో తెలియని పరిస్థితి ఉంది. దీనివల్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆలయం చుట్టూ దుకాణాలు నానాటికీ ఎక్కువ అవుతుండడం వల్ల భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే దేవస్థానం స్థలంపై సర్వే నిర్వహించి హద్దులు గుర్తించాలని రెవెన్యూ అధికారులను కోరాం. ఈ మేరకు వారు ప్రాథమికంగా ఒకసారి సర్వే చేసి ఆలయం చుట్టూ 3.30 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. సరిహద్దులు గుర్తించి తమకు అప్పగించాలని కోరుతున్నాం.

- వై.శ్రీనివాసరావు, దేవస్థానం ఈవో

ఎరువుల కొరత లేకుండా చూడాలి


వ్యవసాయ అధికారుల సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్, పక్కన కలెక్టర్, జేసీ

కలెక్టరేట్, జూలై 27: జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని ఎంఎస్ఎంఈ..సెర్ప్ శాఖల మంత్రి కె.శ్రీనివాస్ ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎరువులు పేద రైతులందరికీ అందేలా చూడాలని, ఈ మూడు నెలలూ రైతులకు కీలకమని, రైతు వెంటే ఉంటూ వారికి సహకారం అందించాలని సూచించారు. మార్క్‌ఫెడ్‌లో బఫర్ స్టాక్ ఉండేలా చూడాలని సోమవారం నాటికి అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతకముందు కలెక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో సరిపడా ఎరువులను స్టాక్ చేయాలని, మిగిలిన తర్వాతే ప్రైవేటు డీలర్లకు ఇవ్వాలని సూచించారు. అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడతానని, ఆర్ఎస్‌కేలలో ఇండెంట్ ప్రకారం స్టాక్ ఉండాలన్నారు. ఎక్కడైనా ఎరువుల కొరత ఉందని దృష్టికి వస్తే సంబంధిత వ్యవసాయాధికారిదే బాధ్యత అని స్పష్టంచేశారు. కార్యక్రమంలో జేసీ కార్తీక్, వ్యవసాయ శాఖ జేడీ రామారావు, ఉద్యాన శాఖ డీడీ జమదగ్ని తదితరులు ఉన్నారు.


studio green
STUDIO GREEN FILMS (P) LTD.
ALLU SIRISH'S
బడ్డీ
WRITTEN & DIRECTED BY
SAM ANTON
IN CINEMAS
AUGUST 2ND


కనిపించేదంతా మున్నేత్రుడి మర్మమే
1ST AUG
IN THEATRES
శివం భజే
MAHESWARA REDDY MOOLI APSAR


VIJAYA BHASKAR KRAFT
అగస్టు
2
బ్రహ్మాండమైన
విడుదల
A VIJAYA BHASKAR FILM
SREE KAMAL TANVI AKAANKSHA
ఉషాపరిణయం
Love is Beautiful..!
WRITTEN, PRODUCED & DIRECTED BY
VIJAYA BHASKAR K
Pre Release Event
ON SUNDAY
28.7.2024


INFINITI FILM VENTURES
IN THEATRES
AUGUST 2ND
VIJAY ANTONY
తుఫాన్
S.D VIJAY MILTON
KAMAL BOHRA I D. LALITHAA I B.PRADEEP I PANKAJ BOHRA
ANDHRA PRADESH & NIZAM THEATRICAL RIGHTS CONTROLLED BY: PADMAKAR CINEMAS


DHANUSH
MASSIVE
BLOCKBUSTER
KALANITHI MARAN
PRESENTS
DHANUSH
రాయన్
WRITTEN AND DIRECTED BY DHANUSH
A R RAHMAN MUSICAL


SVC RELEASE
అలనాటి
రామచంద్రుడు
IN CINEMAS
AUG 2nd


AUGUST
2ND
IN THEATERS
తిరగబడరసామీ...
MALKAPURAM SHIVAKUMAR A S RAVIKUMAR CHOWDARY

మద్యం సేవించి బండి నడపొద్దు

● గంజాయి రవాణా నియంత్రణకు ప్రాధాన్యమివ్వాలి: ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం క్రైం: మద్యం సేవించి వాహనం నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడినా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మాసాంతర నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హిస్టరీ షీట్ కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. తరచూ నేరాల్లో వున్నవారిని, దురుసు ప్రవర్తన కలిగే వారిని బైండోవర్ చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు పగలు, రాత్రుల బీట్‌లతో గస్తీలు ముమ్మరం చేయాలని, రద్దీ ప్రదేశాలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకుల వద్ద సాయంత్ర సమయాల్లోనూ విజిబుల్ పోలిసింగు నిర్వహించి ఆకతాయిలను కట్టడి చేయాలన్నారు. గంజాయి నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని, గంజాయి సేవించినా, విక్రయించినా, రవాణాకు పాల్పడినా తీవ్రంగా పరిగణించి కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు, జిగ్‌జాగ్ రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు అష్మాపరహీన్, ఎంఎం సోల్‌మాన్, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

అమ్మపేరుతో ఒక మొక్క నాటండి: డీఈవో


మొక్క నాటుతున్న డీఈవో ప్రేమ్‌కుమార్

బాడంగి: ప్రతీ విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్కనాటి పర్యావరణాన్ని కాపాడాలని డీఈవో ప్రేమ్‌కుమార్ సూచించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించిన ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. మరోవైపు జాతీయ నూతన విద్యావిధానం 2020లో ప్రవేశపెట్టి 4 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం పిలుపునిచ్చిన శిక్షా సప్తాహ్ కార్యక్రమం అమలును పర్యవేక్షించారు. ఇందులో భాగంగానే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎకోక్లబ్‌డే, న్యూట్రిషన్‌డే, పోషకాహారం ఆవశ్యకత, కిచెన్ గార్డెన్, ఆర్గానిక్ ఫార్మింగ్, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలు విద్యార్థులతో చేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దత్తి సత్యనారాయణ, ఎంఈవోలు లక్ష్మణదొర, రాజేశ్వరి, ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీను, సర్పంచ్ కండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అపరచితుని కలకలం

● పిల్లలను ఎత్తుకెళ్లడానికి వచ్చాడని స్థానికుల ఆందోళన
● దేహశుద్ధి చేసి బొబ్బిలి పోలీసులకు అప్పగింత


అపరచితుడిని స్తంభానికి కట్టేసిన స్థానికులు

బొబ్బిలి: పట్టణంలోని అమ్మిగారి కోనేరు సమీపంలోని అపార్టుమెంట్‌లోకి ఓ అపరచిత వ్యక్తి శనివారం రాత్రి ప్రవేశించి కలకలం సృష్టించాడు. చంటి పిల్లలను ఎత్తుకెళ్లిపోవడానికి వచ్చాడని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని చెబుతున్నారు. ఆ వ్యక్తిని వెంటనే పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. స్టేషన్‌లో అతడు గట్టిగా అరుస్తున్నాడు. మతిస్థిమితం లేని వ్యక్తి కావచ్చని సీఐ మలిరెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన చెప్పారు. హిందీ ప్రాంతానికి చెందిన వ్యక్తి రైలులో దిగి... ఇలా పట్టణంలోకి వచ్చి ఉంటాడని భావిస్తున్నారు.

ధర్మవరంలో కూలిన పెంకుటిల్లు


గంట్యాడ: రామవరంలో నేలమట్టమైన ఇల్లు

శృంగవరపుకోట రూరల్: మండలంలోని ధర్మవరంలో వర్షాలకు ఓ పెంకుటిల్లు కూలిపోయింది.సర్పంచ్ సన్యాసయ్య, స్థానికులుకథనం మేరకు... పెంటవీధి లోని ఓ పెంకుటిల్లులో పెంట బుచ్చమ్మ, ఆమె కుమారుడు,కోడలు నివాసముం టున్నారు. శనివారం ఉద యం వీరంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యా రు. ఆ సమయంలోఇల్లు కూలిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు బుచ్చమ్మ కోరుతోంది.

రామవరంలో పెంకుటిల్లు.. సిరిపురంలో చెట్లు

గంట్యాడ: గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు సిరిపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లు శుక్రవారం అర్ధరాత్రి నేల కూలాయి. రాత్రి సమయంలోకూలిపోవడంతో ఎటువంటి అపాయం సంభవించలేదు. దీంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే రామవరం గ్రామంలో కురిసిన వర్షాలకు ఓ వృద్ధురాలి పెంకుటిల్లు నేలకూలింది. ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

రాజాం రూరల్: మండలంలోని సోపేరు మార్గంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. బొద్దాం నుంచి ద్విచక్రవాహ నంపై సోపేరు వెళ్తున్న వాడపల్లి సత్యనారాయణ, నంది రమణలను సోపేరు నుంచి బొద్దాం వైపు ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొంది. డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమా దం జరిగిందని గాయపడిన సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ జనార్దనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక లారీ సీజ్

రాజాం: నాగావళి నది నుంచి ఇసుక అక్రమంగా విశాఖ తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్‌చేశారు. సీఐ డి.మోహన్‌రావు ఆదేశాల మేరకు సిబ్బంది స్థానిక అగ్నిమాపకకేంద్రం ఆవరణలోఉన్న లారీ పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఇసుక బరువును దృష్టిలో ఉంచుకొని అపరాదరుసుం విధిస్తామని సీఐ తెలిపారు,

ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత

విజయనగరం రూరల్: నగర శివారులోని బీసీ కాలనీలో గల ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులు మన్మథ, గౌరీశంకర్ అస్వస్థతకు గురయ్యారు. వీరిని వార్డెన్ ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో మన్మథకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆరోగ్యపరిస్థితి మెరుగుపడడంతో డిశ్చార్జ్‌చేశారు. గౌరీశంకర్ ప్రస్తుతం జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా హాస్టల్ పరిధిలో డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. ఈ సమస్యపై గతంలో వార్డెన్ ఉన్నతాధికా రులకు నివేదించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యార్థులు జ్వరాల బారిన పడడంతో వసతి గృహంలో ఉన్న విద్యా ర్థులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ ఇంటర్, డిగ్రీ, ఐటీఐ చదువుతున్న విద్యార్థులు ఉంటున్నారు.

హిట్ అండ్ రన్ కేసుల్లో న్యాయం

విజయనగరం క్రైం: జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన గుర్తు తెలియని వాహనాల కేసుల్లో బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఈ నెల 30 ఉదయం 11 గంటలకు అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని ట్రాఫిక్ డీఎస్పీ విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో నమోదైన రోడ్డు ప్రమాదాల కేసుల్లో బాధితులకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. న్యాయ సేవా సంస్థ ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆరోగ్య సూత్రాలు పాటించండి: డీఎంహెచ్‌వో


జామి: మాట్లాడుతున్న భాస్కరరావు

జామి: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా వైద్యాధికారి భాస్కరరావు తెలిపారు. శనివారం మండలంలోని కుమరాం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌమారదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్ అనీల్, ప్రేమ్‌కు మార్, ఈవో నారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

●**విజయనగరం రూరల్:** విజయనగరంలోని ఓ కళాశాలలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థినులు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రూప, నాగమణితోపాటు సృజన పాల్గొన్నారు.

అక్రమ కనెక్షన్లు తొలగించాలి

జామి: చింతాడ సచివాలయం నుంచి కొంతమంది ప్రజాప్రతినిధులు ఇళ్లకు అక్రమకనెక్షన్ల ద్వారా నీరు తీసుకుంటున్నారని గ్రామటీడీపీ కార్యకర్తలు ఆరోపించారు. శనివారం స్థానిక టీడీపీ నాయకుడు బాలాజీ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజాప్రతినిధులు సచివాలయం మోటారు ద్వారా ఇళ్లకు కనెక్షన్ ఇచ్చుకున్నారని, అధికారులు స్పందించి అక్రమ కనెక్షన్లు తొలగించాలని కోరారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు పర్యవేక్షణ

● రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి


మాట్లాడుతున్న కేసలి అప్పారావు

విజయనగరం దాసన్నపేట: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణలో విద్యా సంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, వసతి గృహాల అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. శనివారం నగరంలోని అపెక్స్ కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత, చెడు స్నేహాలు, మత్తుపదార్థాలకు అలవాటు పడి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. దీంతో అధికారుల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సుకు ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు తక్కువ మంది హాజరు కావడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ హిమబిందు, ఆర్‌ఐఓ మజ్జి ఆదినారాయణ, రామకోటి, త్రివేణి, మీనా, గౌరీ, అరుణ్ పాల్గొన్నారు.

ఆందోళన కలిగిస్తున్న హెపటైటీస్-బి

● ముందస్తు వ్యాక్సినేషన్‌తోనే చెక్ ● నేడు వరల్డ్ హెపటైటీస్ డే

విజయనగరం రింగురోడ్డు: జిల్లాలో హెపటైటీస్ బి వ్యాధి ఆందోళన కలిగిస్తోంది. కొన్నేళ్లుగా జిల్లాలో కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారి సంఖ్య క్రమేణా పెరుగుతోంది. ముందస్తు వ్యాక్సినేషన్‌తోనే ఈ వ్యాధి నివారించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో ఈ వ్యాధిపై అవగాహన కోసం ప్రతి ఏటా జూలై 28న వరల్డ్ హెపటైటీస్ డే దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయంవిదితమే. హెపటైటీస్ ఏ,బి, సీ,డీ, ఈ వైరస్‌లు కాలేయంలో ఇన్‌ఫెక్షన్లు కలిగిస్తాయి. హెప టైటీస్ వైరస్‌లే కాలేయానికి చేటు చేస్తున్నాని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కలుషిత రక్తం వల్ల

హెపటైటీస్ బీ, సీ బారినపడితే ఎక్కువ ముప్పు ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.హెపటేటీస్-బి కలుషిత రక్తం, సిరంజీ, సూదులు, బ్లేడ్లు వినియోగించడం, లైంగిక సంపర్కం వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధి బారిన పడేవారిలో 80 శాతం మందికి వ్యాధి ఉన్న విషయం తెలీదు. దీంతో వ్యాధి ముదిరి కాలేయం దెబ్బతింటుంది. హెపటేటీస్ బి బాధితుల్లో 20 శాతం మంది, లీవర్ సిర్రోసిస్ (కాలేయం పూర్తిగా దెబ్బతినడం) బారిన పడుతు న్నారు. దీన్నే క్రానిక్ లీవడ్ డీసీజ్‌అంటారు.ఈవ్యాధితో బాధపడేవారిలో రెండుశాతం మందికి లీవర్ క్యాన్సర్‌రావచ్చు.జిల్లాలో హెపటైటీస్ బి బారినపడిన, రోగులు పెరుగుతున్నారని వైద్యవర్గాలు చెబుతున్నాయి. హెపటేటీస్-బి వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తే పూర్తిగా నిర్మూలించలేమని, వ్యాధి పెరగకుండా జీవితకాలం మందులు వాడాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా నివారించవచ్చని పేర్కొంటున్నారు.హైరిస్క్‌తో జీవిస్తున్నవారికి, హెచ్‌ఐవీ వ్యాధి గ్రస్థులకు హెపటైటీస్-బి వాక్సినేషన్‌ను మహారాజా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో ఉచితంగా అందజేస్తున్నారు. 2022లో 770, 2023లో 962, ఈ ఏడాది జూలై వరకూ 1,800 హెపటైటీస్ బి కేసులు నమోదయ్యాయి.

అవగాహన తప్పనిసరి

హెపటైటీస్‌పై ప్రజల్లో అవగాహన పెరగాలని గ్యాస్ట్రో ఎంట్రాలజీస్ట్ ఐ.నరేష్ కుమార్ తెలిపారు. చాలామందిలో ఈ సమస్య ఉన్నా, తీవ్రత పెరిగే వరకూ వారికి తెలియదని చెప్పారు. ముందస్తుగా స్ర్కీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అవసరమనితెలిపారు.హెపటైటీస్ బీ, సీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, లీవర్‌క్యాన్సర్‌కు దారితీయకుండా ముందుజాగ్రత్త అవసరమని చెప్పారు. హెపటైటీస్ బీ,సీకి వైరస్ సోకకుండా వ్యాక్సిన్ తీసుకోవడం ఉత్తమమని తెలిపారు.

హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

● సీనియర్ న్యాయాధికారి వివేక్ ఆనంద్ శ్రీనివాస్


మాట్లాడుతున్న వివేక్ ఆనంద్ శ్రీనివాస్

రాజాం రూరల్: ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించే సమయంలో ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని మండల న్యాయ సేవాసంఘం అధ్యక్షుడు, సీనియర్ న్యాయాధికారి వివేక్ ఆనంద్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాజాంలోనిజీసీఎస్సార్ డిగ్రీకళాశాలలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ వాడకపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ధరించకపో తే కలిగే అనర్థాలు, మోటారు వాహనాల చట్టం, నిబంధనలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా, ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, నివారణ మార్గాలపై వివరించారు. జూనియర్ సివిల్ న్యాయాధికారి కృష్ణ సాయితేజ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించడంతో సమాజంలో మంచి పౌరులుగా రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ వి.శ్రావ్య, సెబ్ ఎస్‌ఐ చంద్రశేఖర్ రావు, రాజాం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జయదేవ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ రాజాంశాఖ అధ్యక్షులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, పెంకి చైతన్యకుమార్, ఉరిటి శశిభూషణరావు, ఎం.పురుషోత్తమరావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి


మాట్లాడుతున్న అరుణశ్రీ

బొబ్బిలి: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువుపై దృష్టిసారించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.అరుణశ్రీ తెలిపారు. శనివారం బొబ్బిలి బీసీ బాలికల, ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్‌లో న్యాయఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడు అలవాట్లకు, చెడు సహవా సాలకు చాలాదూరంగాఉండాలన్నారు. అనంతరం హాస్టళ్లలో వసతులు , వంటగదులను, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకున్నారు.

కల్వర్టులు నిర్మించాలి

జామి: రేగులబంద, పల్లపుకాలువ, గోలబంద కాలువలకు కల్వర్టులు ఏర్పాటు చేయాలని జామి మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు కోరారు. ఈ విషయమై శనివారం ఇరిగేషన్ ఈఈని కలిసి వినతిపత్రం అందించారు.

మొక్కల పంపిణీ

బొబ్బిలి రూరల్: శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా నాటేందుకు శనివారం బొబ్బిలిలో గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మొక్కలను ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కె.కృష్ణదాసు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి మండలం అలజంగి గ్రామంలోని సి.బి.ఎం. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణదాసు ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

శృంగవరపుకోట రూరల్: ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుమీద ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గ్రీన్‌ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. శనివారం కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

రాజాం రూరల్: వ్యక్తిగత పరిశుభ్రతపై పట్టణంలోని మల్లికార్జున కాలనీలో శనివారం సమావేశంతో పాటు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు శ్రీదేవి, ఆశ వర్కర్ ఇందిర, రమణమ్మతో పాటు మహిళలు కాలనీలోని ఆరు లైన్లలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రధానంగా 11-18 ఏళ్ల మధ్య వయసున్న బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం


కలాం చిత్రపటానికి పూలమాలవేస్తున్న దృశ్యం

రాజాం: దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం కావాలని రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్ కుమార్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, మోటివేషనల్ స్పికర్ బూరాడ శివకృష్ణ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ స్కూల్‌లో శనివారం కలాం వర్ధంతి నిర్వహించారు.

నేటి నుంచి శాఖాపరమైన పరీక్షలు : డీఆర్వో

కలెక్టరేట్: జిల్లాలోని గాజులరేగలోని సీతం కళాశాల, అయాన్ డిజిటల్ జోన్ కేంద్రాలుగా ఆదివారం నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకూ జరగనున్న శాఖాపరమైన పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఆర్వో అనిత తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి అధికారులతో శనివారం చర్చించారు. ఉదయం 10 నుంచి 12 వరకూ, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కేంద్రాలవద్ద తాగునీరు, విద్యుత్‌సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో పరీక్షలు కావడంతో కేంద్రాల సిబ్బంది తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకుని ఉదయం సెషన్ వారు 9.30 లోపల, మధ్యాహ్నం సెషన్ వారు 2.30 లోపల కేంద్రానికి వెళ్లాలని పేర్కొన్నారు. సమావేశంలోని ఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు పాల్గొన్నారు .

అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు చర్య తీసుకోండి

విజయనగరం రింగురోడ్డు: ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్న అన్న క్యాంటీన్లకు సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజయనగరం కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి కోరారు. శనివారం నగరపాలక సంస్థ మందిరంలో మేయర్ అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన 43 అంశాలకు ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరా భివృద్ధి పూర్తిస్థాయిలో జరగడానికి అందరి కృషి అవసరమని తెలిపారు.ప్రస్తుతం వర్షాలు వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టి నాణ్యతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పైడిమాంబ పండుగ నాటికి రహదారి మరమ్మతులు, తెప్పోత్సవం, ర్యాంప్ నిర్మాణం వంటి పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, కమిషనర్ ఎంఎం నాయుడు, సహాయ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు, కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, బోనేల ధనలక్ష్మి, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజాం ప్రధాన రహదారికి మరమ్మతులు

రాజాం: రాజాం ప్రధాన రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ రహదారికి కనీస మరమ్మ తులకు నోచుకోలేదు. దీంతో నిత్యం రాజాం-పాలకొండ రహదారిలో వాహనచోదకులు ఇబ్బందిపడేవారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులకు గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో రోడ్డు మరమ్మతులు ఏఈ నాగభూషణరావు ఆధ్వర్యంలో చేపడుతున్నారు.

ఇల్లు కూల్చడం దురదృష్టకరం: బొత్స

విజయనగరం టౌన్: నెల్లిమర్ల నియోజకవర్గం దన్నానపేటలో ఆర్మీ విశ్రాంత జవాన్ ఇంటిని కూల్చడం దురదృష్టకరమని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ 22 ఏళ్లుగా ఆర్మీలో పనిచేసిన దన్నాన పేటకు చెందిన ఆర్మీ విశ్రాంత జవాన్ వెంకునాయుడు ప్రభుత్వ స్థలంలో ఇంటిని అక్రమంగా నిర్మించారని రెవెన్యూ అధికారులు యం త్రాలతో కూల్చడం మంచి పద్ధతి కాదన్నారు. కొందరి ఫిర్యాదుమేరకు ఆయన ఒక్కరి ఇంటినే కూల్చివేయడం సరికాదన్నారు. విశ్రాంత జవాన్ వద్దకు 50 మంది పోలీసులను పంపించడం దారుణమన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలి

బొబ్బిలి: కనీస పెన్షన్‌ను 9 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6, 7, 8 తేదీల్లో ఆందోళనలు చేపడుతున్నట్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.శేషగిరిరావు, పి.శంకరరావు తెలిపారు. వచ్చే నెల 6 నుంచి మూడు రోజులపాటు డిల్లీ జంతర్‌మంతర్‌లో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు తరలిరావాలని కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక తారకరామాకాలనీ జంక్షన్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు భుజంగరావు, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కళింగ వైశ్యసంఘం అధ్యక్షుడిగా గెంబలి


గెంబలిని అభినందిస్తున్న సంఘం పెద్దలు

బొబ్బిలి: బొబ్బిలి పట్టణ వాసవి కళింగ వైశ్యసంఘం అధ్యక్షుడిగా మునిసిపల్ టీడీపీ ఫ్లోర్‌లీడరు గెంబలి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కళింగవైశ్య సంఘం భవనంలో శనివారం ర్వహించిన సమావేశంలో కార్యదర్శిగా వారణాసిగణేశ్, ఉపాధ్యక్షుడిగా నారంశెట్టి మున్నా, కోశాధికారిగా గుడ్ల సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా కెంగువ శ్రీనులను ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం సీనియర్ నేతలు శంకా గౌరీపతి, జామి చిననారాయణమూర్తి, కింతలి బంగార్రాజు, నారంశెట్టి తవిటిశెట్టి, నాగరాజు, కింతలి శ్రీనివాసరావుపాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

లక్కవరపుకోట: లక్కవరపుకోటలోని శాఖా గ్రంథాలయానికి ర్యాక్‌లు, కోనమసివానిపాలెం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను శ్రీరామ చారిటబుల్ ట్రస్టు శనివారం అందజేసింది. ట్రస్టు చైర్మన్ తెన్నేటి సుబ్బారావు, కార్యదర్శి మధురవాణి కామేశ్వరరావు లైబ్రరీకి కాంపిటేటివ్ పుస్తకాలను భద్రపరిచేందుకు నాలుగు ఇనుప ర్యాక్‌లు అందజేశారు. అలాగే కోనమసివానిపాలెం పాఠశాల విద్యార్థులకు రూ. 25వేల విలువైన నోటుపుస్తకాలు, కాపీరైట్స్ అందించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ మేరీ నిర్మలా, ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు లక్ష్యాలు సాధించాలి

● జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలూరు బాబు

బొబ్బిలి: జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపుమేరకు బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు రెట్టింపు లక్ష్యాలను సాధించాలని ఆ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలూరు బాబు పిలుపునిచ్చారు. శనివారం బొబ్బిలిలో మాట్లాడుతూ నమోదుకు ఆదివారం ఆఖరి రోజైనందున ఆసక్తి కలిగిన వారంతా సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ కుటుంబపరంగా ఆర్థికంగా గట్టి భరోసా ఇవ్వడమే అధినేత సంకల్పమన్నారు. ప్రమాదబీమా ఐదులక్షల రూపాయల వరకు వర్తిస్తుందన్నారు.

50 మంది దివ్యాంగులకు షాపుల కేటాయింపు

లక్కవరపుకోట (కొత్తవలస): మంగళపాలెంలో గల శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టులో శనివారం 50మంది దివ్యాంగులకు షాపులు వితరణ చేశారు. సిడ్బీ స్వావలంబన్ ఫౌండేషన్ డీజీఎం సౌరబ్, మేనేజర్ ఎస్.ఠాకూర్‌లు వీటిని పంపిణీ చేశారు. దివ్యాంగుల కృత్రిమ అవయవాల తయారీకి రూ.52 లక్షలు అందిస్తామని ప్రకటించారు. 15మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు అందించారు. అలాగే 50మందికి రేషన్ సరుకులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు పాల్గొన్నారు.

రికార్డుల గదుల్లో సీసీటీవీలు

విజయనగరం రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తహ సీల్దార్ కార్యాలయంలో సీసీటీవీలు ఏర్పాటుచేస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.కూర్మనాథరావు తెలిపారు. శనివారం ఆయన . బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన రికార్డులు, డీటీల రూములు, క్షేత్రస్థాయి సిబ్బంది గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రికార్డుల పరిరక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. కార్యాలయంలోని రికార్డుల గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు.

మంత్రిని కలిసిన ఎస్పీ



విజయనగరం క్రైం: మంత్రి కొండపల్లి శ్రీనివాసరావును ఎస్పీ వకుల్ జిందాల్ జడ్పీ అతిథి గృహంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎస్పీ వకుల్ జిందాల్‌కు సూచించారు.

ఒలింపిక్స్‌లో విజయాలు సాధించాలి

కలెక్టరేట్: భారత క్రీడాకారులు ఒలింపిక్స్‌లో ఘన విజయాలు సాధించాలని ఎంఎస్‌ఎంఈ సెర్ప్, ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఐ చీర్ ఫర్ భారత్ నినాదంతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద శనివారం సెల్ఫీ దిగారు. క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తొలేత కలెక్టరు అంబేడ్కర్, జేసీ కార్తీక్ సెల్ఫీ దిగారు.

అగ్ని ప్రమాదంపై నివేదిక ఇవ్వాలి

కలెక్టరేట్: గంట్యాడ మండలంలోని వసంత గ్రామంలో శనివారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ ప్రమాదం మానవ ప్రేరితమని బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

గోతులు పూడ్చిన పోలీసులు

బాడంగి: బాడంగి మెయిన్ రోడ్డులో గ్రామీణ బ్యాంకు, పాత పోలీసు స్టేషన్ వద్ద, పాత సినిమా హాలుకాలనీ ఎదురుగా ఏర్పడిన గోతులను పోలీసులు, ఏఎస్ఐ కొండలరావు శనివారం పూడ్చారు. దీంతో స్థానికులు, వాహనచోదకులు ఊపిరిపీల్చుకున్నారు. పారాది వంతెన పాడవడంతో పార్వతీపురం నుంచి తెర్లాం, ఆకులకట్ట, బాడంగి మీదుగా విజయనగరం వాహనాల రాకపోకల వల్ల రోడ్డు దెబ్బతింది.

ఆధార్ కేంద్రం తనిఖీ

రాజాం: పొగిరి, దోసరి గ్రామ సచివాలయాల్లో శనివారం ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ మేరకు పొగిరి కేంద్రాన్ని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్‌డేషన్ చేయించడానికి వచ్చిన వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలుతీసుకోవాలని కోరారు. ఆయన వెంట జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

చామలాపల్లి పాఠశాల వార్షిక తనిఖీ

శృంగవరపుకోట రూరల్ : మండలంలోని చామలపల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఎంఈవో నరసింగరావు వార్షిక తనిఖీచేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాము, గణేష్‌నాయుడు, ఉపాధ్యాయుడు అప్పారావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

బొబ్బిలి రూరల్: మండలంలోని జగన్నాథపురంలో ప్రకృతి వ్యవసాయాన్ని ఇన్‌చార్జి శ్యామ్‌సుందర్, విజయనగరం డీపీఎం ఆనందరావు, స్వామినాయు డులు శనివారం పరిశీలించారు. వానపాములు సమృద్ధిని పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎఫ్ శంకరరావు, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకరరావు, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

బొబ్బిలిలో గంగయ్యకు నివాళి


గంగయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

బొబ్బిలి: బొబ్బిలి మునిసిపల్ తొలి చైర్మన్ ఆరి గంగయ్య వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పాత బస్టాండ్‌లోగల గంగయ్య విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీనాయకులు రాంబార్కిశరత్‌బాబు, రౌతు రామ్మూర్తితోపాటు బొత్సఅప్పలు,కింతలి బంగార్రాజు, కళ్యంపూడి సత్యనారాయణ, కాకల వెంకటరావు, ఏగిరెడ్డి శ్రీధర్, గౌరు, కంచి వెంకటరావు, తూమురోతు వెంకట్, కనిమెరక రామకృష్ణ, చీమల అచ్యుతరావు శ్రద్ధాంజలి ఘటించారు.తెలగ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు చనుమల్లు ప్రసాదరావు, ఉంగరాల వెంకటరావు, పాతిరెడ్డి వెంకటరావు, నాని, తెలగ సంక్షేమసంఘం అధ్యక్షుడు బొత్స రవి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నంబియార్ వేణుగోపాలరావు, తిరుపతిరావు, లోక్‌సత్తా నాయకుడు దామోదరరావు నివాళులర్పించారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు

విజయనగరంరింగురోడ్డు: విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న మహరాజా ఆసుపత్రిలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసినట్లు కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలిపారు. పురుషులు మహిళలకు పది చొప్పున నిర్మాణానికి రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఇటీవల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి సందర్శించిన అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ఈ మేరకు మరుగుదొడ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం వేలం

రాజాం : రాజాం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వివిధ 6ఏ కేసుల్లో సీజ్ చేసిన 19 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆదేశాల మేరకు శనివారం వేలం వేసినట్లు సీఎస్‌డీటీ చిరంజీవి తెలిపారు. కేజీ రూ.35 చొప్పున వేలం వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో గోదాము ఇన్‌చార్జీ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డంతా గుంతలు..
అదుపు తప్పుతున్న వాహనాలు

● పెదమానాపురం సమీపంలో గడ్డి వ్యాను బోల్తా



గుంత వద్ద బోల్తాపడిన వ్యాను

దత్తిరాజేరు: పెదమానాపురం సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం గడ్డిలోడుతో వెళ్తున్న వ్యాను బోల్తాపడింది. రామభద్రపురం నుంచి విజయనగరం వైపు గడ్డిలోడుతో వెళ్తున్న వ్యాను మానాపురం సమీపంలోకి వచ్చేసరికి అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదం నుంచి డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. వ్యానులో ఉన్న గడ్డి చెల్లాచెదురుగా పడిపోయింది. అయితే రహదారిపై ఉన్న గుంతల కారణంగానే వాహనం అదుపు తప్పి బోల్తా పడిందని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారి మొత్తం గుంతలమయంగా మారిందని, వర్షాలకు మరింత అధ్వానంగా తయారయ్యిందని వాపోతున్నారు. దీంతో వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నా భూములపై ప్రత్యర్థుల కన్ను

● మాజీ ఎమ్మెల్యే గద్దే ఆవేదన

చీపురుపల్లి: తన జిరాయితీ భూములను ప్రభుత్వ భూములుగా మార్చేందుకు ప్రత్యర్థులు కుట్రలు పన్నుతున్నారని, ఆర్థికంగా తనను, తన కుటుంబాన్ని దెబ్బ తీయాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జి.సిగడాం మండలంలోని బాతువలో తనతో బాటు తన కుటుంబ సభ్యుల పేరున ఉన్న 37.42 ఎకరాల భూమిని గయాలిగా చూపిస్తున్నారన్నారు. అదే విధంగా విజయనగరం పట్టణంలో డీసీసీబీ జరిపిన వేలం ద్వారా కొనుగోలు చేసిన 5200 చదరపు గజాల స్థలాన్ని తాజాగా చెరువుగా చూపిస్తున్నారని చెప్పారు. చీపురుపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తాను 1970లో 1.11 ఎకరాల స్థలాన్ని ఉచితంగా ఇచ్చానని, అయితే, ఆ స్థలంలో కొంత భాగాన్ని మాత్రమే సబ్ స్టేషన్ నిర్మాణం కోసం వినియోగించారని, మిగిలిన స్థలం తనకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవాలు తెలుసుకుని అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. భూముల విషయంలో తనకు జరిగిన అన్యాయంపై తాను న్యాయ పోరాటం చేస్తున్నానని తెలిపారు.

రోడ్డున పడ్డాం.. ఆదుకోండి

బొండపల్లి: 'గతంలో టీడీపీ ప్రభుత్వం తమను గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకంలో నియమించింది.. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రోడ్డున పడేసింది.. మీరే మమ్మల్ని ఆదుకోవాలి' అని సంబంధిత ప్రతినిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కోరారు. ఈ మేరకు రాష్ట్ర నలుమూలలోని 13 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు శనివారం జొడసింగిపేటలోని టీడీపీ కార్యాలయంలో మంత్రిని కలిసి, వినతిపత్రం అందజేశారు. 2015-20 వరకు 13 వెనుకబడిన జిల్లాలో 168 మండలాల్లో విధులు నిర్వహించామని చెప్పారు. రైతు ఉత్పత్తిదారులు, సంస్థలో రైతు సంఘాల ఏర్పాటు, చిన్న, వెనుకబడిన రైతుల ఆర్థికాభివృద్ధి తదితర వాటిపై పురోగతిని సాధించామని చెప్పారు. ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వ్యవసాయ ల్యాబ్స్, రైతు సేవా కేంద్రాల్లో తమను నియమించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, పార్వతీపురం జిల్లాల ప్రతినిధులు ఎస్.కళ్యాణి, జె.భవాని, ఎల్.కామాక్షి, ఐ.కూర్మారావు, బి.సైలేంద్ర, కె.సోనియా తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

చీపురుపల్లి: చీపురుపల్లి లయన్స్ క్లబ్, స్టార్స్ క్లబ్ అధ్యక్షుడిగా డి.సీతా రామరాజు, గంట్యాడ విష్ణుమూర్తి ఎన్నికయ్యారు. శనివారం స్థానిక బీఎస్ లయన్స్ కమ్యూనిటీ భవనంలో ఈ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. లయన్స్ క్లబ్ కార్యదర్శిగా కోరాడ శంకరరావు, కోశాధికారిగా కందుల నాగశంకర్ ఎన్నికయ్యారు. స్టార్స్ క్లబ్ కార్యదర్శిగా సూరు కిరణ్, కోశాధికారిగా విజినిగిరి మహేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గరివిడి ఫేకర్ సీఈవో, పూర్వపు గవర్నరు ఎంఎస్ఎస్ శర్మ, క్లబ్ ప్రతినిధులు సూరు దుర్గారావు, ఎస్వీజీ శ్రీనివాసరావు, ఎస్.సన్యాసిరావు, క్లబ్ సభ్యులు హాజరయ్యారు.

ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సమస్యల పరిష్కారం



నాగార్జునను సన్మానిస్తున్న కార్మికులు

చీపురుపల్లి: ఆర్‌డబ్ల్యూఎస్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది వేతనాల సమస్య ఎట్టకేలకు పరిష్కారమయ్యింది. ఇటీవల పంప్ ఆపరేటర్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు సమస్యను వివరించారు. దీంతో ఆయన కలెక్టర్‌కు ఫోన్ చేసి, సమస్యకు పరిష్కారం చూపించాలని కోరారు. దీంతో రంగంలోకి దిగిన కలెక్టర్ వేతన సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు జోక్యం చేసుకుని కార్మికుల వేతనాలు కనీసం రూ.3వేలు పెంచేలా కాంట్రాక్టర్‌ను ఒప్పించారు. తమ వేతనాలు పెరగడంతో ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది శనివారం చీపురుపల్లిలో నాగార్జునను సన్మానించారు.

సైబర్ మోసాలపై అవగాహన

డెంకాడ: జొన్నాడ వద్దగల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్ బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బీసీడీఈ)తో కలిసి శనివారం సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన సామాజిక సేవా వలంటీర్ వంశీ కోడూరు మాట్లాడుతూ సైబర్ మోసాలు, నివారణ చర్యలపై వివరించారు. బలమైన పాస్‌వర్డ్‌లు, గోప్యతా సెట్టింగ్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ఇంటర్నెట్‌లో మన గుర్తింపును ఏ రకంగా దొంగిలిస్తారో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.హరిబాబు తమ్మినేని, ఈసీఈ ఫ్యాకల్టీ కిరణ్, గురుచరణ్ తదితరులు పాల్గొన్నారు.

దన్నానపేటలో ఉద్రిక్తం

● అక్రమ నిర్మాణం కూల్చివేత
● అడ్డుకునేందుకు బాధితులు విఫలయత్నం



ప్రహరీని తొలగిస్తున్న ప్రొక్లయినర్ వద్ద ఆందోళన

నెల్లిమర్ల: దన్నానపేటలో శనివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ భూమిలో నిర్మించిన ప్రహరీని అధికారులు కూల్చివేస్తున్న సమయంలో బాధిత కుటుంబీకులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసు బందోబస్తుతో రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే.. దన్నానపేటలో అక్రమ నిర్మాణంపై వైసీపీ ప్రభుత్వంలోనే రెవెన్యూ పరంగా చర్యలు ప్రారంభం అయ్యాయి. గ్రామంలోని సర్వే నెం.88లో ప్రభుత్వ కొండపోరంబోకు స్థలంలో అదే గ్రామానికి చెందిన పతివాడ పైడిచిట్టి సుమారు 4 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ప్రహరీ నిర్మించారు. ప్రభుత్వ స్థలంలో ఎలా శాశ్వత నిర్మాణం చేపడతారంటూ గత డిసెంబరు 26న అధికారులు నోటీసు జారీ చేశారు. పట్టించుకోకపోవడంతో రెవెన్యూ అధికారులు పోలీసు బలగంతో గ్రామానికి వెళ్లి శనివారం ఉదయం ఆ ప్రహరీని కూల్చేశారు. ఈ తంతులో తహసీల్దార్ డి.ధర్మరాజుతోపాటు డీటీ డి.శైలజ, వీఆర్వోలు, వీఆర్‌పి పాల్గొన్నారు. బందోబస్తులో భోగాపురం రూరల్ సీఐ బీవీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నలుగురు ఎస్‌ఐలు, సుమారు 50 మంది పోలీసులు పాల్గొన్నారు. ఘటనపై తహసీల్దార్ డి.ధర్మరాజును వివరణ కోరగా ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మించడం వల్లే కూల్చివేతకు చర్యలు చేపట్టామని తెలిపారు. ● రెండేళ్ల కిందట కూడా ఇదే తరహాలో ఆ గ్రామంలో ఆక్రమణల తొలగింపు జరిగింది. సుమారు 30ఏళ్లగా ప్రభుత్వ కొండపోరంబోకు స్థలంలో సుమారు పది మంది రైతులు కల్లాలను, పశువుల శాలలను ఏర్పాటు చేసుకుని ఆ స్థలాన్ని వినియోగిస్తున్నారు. ఆ స్థలంలో జగనన్న కాలనీ నిర్మాణం చేయాలంటూ వైసీపీ నాయకులు పట్టుబట్టడంతో అప్పటి ప్రభుత్వంలోని అధికారులు ఇదే తరహాలో పోలీసు బందోబస్తుతో వచ్చి ఆక్రమణలను తొలగించారు. ● ఈ ప్రహరీ కూల్చివేతకు టీడీపీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ మండల అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ స్పష్టంచేశారు. అక్రమ నిర్మాణం చేశారన్న అభియోగంపై రెవెన్యూ అధికారులు కూల్చివేత చేపట్టారని ఆయన తెలిపారు. అయితే వైసీపీ నాయకులు రాజకీయ కోణంలో తమను విమర్శించడం సరికాదన్నారు.

మూగజీవులపై ఎందుకీ కక్ష?

● వసంతలో వరుసగా పశువుల శాలల దహనం
● సజీవ దహనమవుతున్న ఆవులు

గంట్యాడ: వసంత గ్రామంలో ఏడాది కిందట బరివిరెడ్డి రామకృష్ణ అనే రైతు పశువుల శాలకు గుర్తు తెలియని వ్యక్తి నిప్పు పెట్టారు. ఈ ప్రమాదంలో ఆయనకు చెందిన ఆవు సజీవ దహనమైంది. కొద్ది నెలల కిందట చాకలి ఎర్నికి చెందిన పశువుల శాల కాలిపోవడంతో ఆవు, పోలిపర్తి సత్తికి చెందిన మరో ఆవు సజీవదహనమయ్యాయి. ఆ రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లింది. ఇదే గ్రామంలో ఆరు నెలల కిందట చలుమూరి మంచమ్మ అనే మహిళకు చెందిన పశువుల శాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. ఇందులో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. రెండు నెలల కిందట ఇదే గ్రామానికి చెందిన ఎం.సీతారామరాజుకు చెందిన ఆటోకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. రెండేళ్ల కిందట ఇదే గ్రామానికి చెందిన బి.లక్ష్మి టిఫిన్ షాపునకు గుర్తు తెలియన వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలి బూడిదైంది. తాజాగా శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన చలుమూరి రామారావు పశువుల శాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. ఈ ప్రమాదంలో రామారావుకు చెందిన ఒక ఆవు సజీవ దహనమైంది. అదే పశువుల శాలలో వసంత బంగారయ్య అనే రైతు కూడా ఆవులను కట్టుకుంటున్నారు. ఈ ఘటనలో బంగారయ్యకు చెందిన ఒక ఆవు, దూడలు సజీవ దహనం కావడంతో పాటు మరో ఆవు పాక్షికంగా గాయపడింది. మండలంలో కొంతకాలంగా సాగుతున్న ఈ ఘటనలు చర్చనీయాంశమయ్యాయి. శుక్రవారం రాత్రి చలుమూరి రామారావు, వసంత బంగారయ్యలు తమ పశువులను శాలలో కట్టి.. ఇంటికి వెళ్లిపోయారు. శనివారం ఉదయం పొలం పనులకు వెళ్తున్న రైతులు పశువులు కాలిపోతున్న విషయాన్ని రామారావు కు ఫోన్‌లో తెలియజేశారు. ఆయన కల్లం వద్దకు వచ్చేసరికి ఆవులు సజీవ దహనమయ్యాయి. మరో ఆవు పాక్షింగా కాలిపోవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉంది. వరి గడ్డి కుప్ప కూడా కాలి బూడిదైంది. వీటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని అంచనా. వరుస ఘటనలతో గ్రామస్థులు హడలిపోతున్నారు. తహసీల్దార్ నీలకంఠశ్వరరెడ్డి, ఎస్ఐ సురేంద్రనాయుడు శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పశువైద్యాధికారులు, మండల టీడీపీ నాయకులు కొండపల్లి భాస్కర్‌నాయుడు, అల్లు విజయకుమార్, రంధి చినరామునాయుడు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితులను ఓదార్చారు.

జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

● మంత్రి కొండపల్లి శ్రీనివాస్



మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి

గజపతినగరం: మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తే ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. మద్యానికి సంబంధించి రూ.95వేల కోట్లు మద్యంషాపుల్లో నేరుగా నగదు రూపంలో దోచుకున్నారని, ఫోన్‌పే ద్వారా ప్రభుత్వానికి వచ్చిన సొమ్ము రూ.3వేల కోట్లు మాత్రమేనని తెలిపారు. అలాగే వైసీపీ అనుచరులకు లబ్ధి చేకూరే విధంగా ఇసుక అక్రమాలకు తెరతీశారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు సోలార్ పరిశ్రమలు ఏర్పాటు చేసి, ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో 20 సంవత్సరాలకు అగ్రిమెంట్ తీసుకుని పరిశ్రమలు తీసుకువస్తే జగన్ దాన్ని రద్దు చేస్తూ విద్యుత్ చార్జీలను ఏడు పర్యాయలు పెంచి రాష్ట్ర ప్రజలపై అదనపు బారం మోపారని దుయ్యబట్టారు. అమరావతిని నిర్వీర్యం చేశారని, మూడు రాజధానుల పేరుతో విశాఖలో భూములను కొట్టేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా 4వేల కోట్లకు ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సొమ్మును ఏమి చేశారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత జగన్‌పై ఉందన్నారు. రాష్ట్రంలో ఒక పరిశ్రమ తీసుకురాలేదని, గ్రామాల్లో రోడ్లు, కాలువలు లేవని, ఇంటింటికి కొళాయిలు కూడా తీసుకువచ్చిన పరిస్థితి లేకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అసెంబ్లీకి వస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందని జగన్ ఢిల్లీ పారిపోయారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, రాంకుమార్, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

డ్రిప్ యూనిట్ల పరిశీలన



డ్రిప్ ఇరిగేషన్ యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ

పూసపాటిరేగ: మండలంలోని పతివాడ, కనిమెళ్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న బిందుసేద్యం యూనిట్లను మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరక్టర్ పీఎస్‌వీ లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు. బిందు సేద్యం వల్ల కలిగే ప్రయోజనాలను, వినియోగించే విధానాలను ఆయన రైతులకు క్షేత్ర స్థాయిలో వివరించారు. మామిడి, కొబ్బరి తోటల్లో వినియోగిస్తున్న బిందుసేద్యం విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు సేద్యం కారణంగా సాగునీటిని ఆదా చేయవచ్చునని చెప్పారు. విద్యుత్ పొదుపు, కలుపు తక్కువగా ఉండటం, 90 శాతం వరకూ ఎరువులు వినియోగం, అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. మండలంలో 2023-24 సంవత్సరానికిగాను 45మంది రైతులకు 56.29 హెక్టార్లలలో మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, ఆర్బీకే అధికారులు కె.ప్రత్యూష, వై.వినయ్, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న న్యాయాధికారిణి కనకలక్ష్మి

గజపతినగరం: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని స్థానిక న్యాయాధికారిణి బి.కనకలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎక్కడైనా గంజాయి క్రయ, విక్రయాలు జరిగినట్టు తెలిస్తే తక్షణమే దగ్గరలోగల పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమణాజీ, పొట్నూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భోగాపురాన్ని మొదటి స్థానంలో నిలబెడదాం

భోగాపురం: మండలాన్ని అన్ని విధాలుగా మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా అందరి సహకారంతో కృషి చేస్తానని తహసీల్దార్ ఎం.సురేష్ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలాన్ని అన్ని విధాలుగా మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా కృషి చేస్తానన్నారు. అంతకముందు హెచ్‌డీటీ శ్రీనివాసరావు, సిబ్బంది ఆయన్ని ఘనంగా ఆహ్వానించారు. ఆర్ఐ కిషోర్, సర్వేయర్ మధుకేశవరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు అభినందన

గరివిడి: గరివిడి తహసీల్దార్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన బంగార్రాజుకు మండల టీడీపీ నేతలు శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు బలగం వెంకటరావు, కోడూరు మాజీ సర్పంచ్ రమణమూర్తి, అడపా సూర్యనారాయణ, మణిపురి సూర్యనారాయణ, రెడ్డి గోవిందవర్మరాజు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై నిరసన

గరివిడి: కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం ధర్నా చేపట్టింది. కార్మికులు, రైతులు, మధ్యతరగతి వారికి నష్టం కలిగించే బడ్జెట్ అని, కార్పొరేట్‌లకు అనుకూలంగా ఉందని సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి అంబళ్ల గౌరీనాయుడు విమర్శించారు. ఈపీఎఫ్ పింఛన్ సంఘ కార్యదర్శి ఓఎస్ఎన్ మూర్తి, పంచాయితీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

రేపు పీడీఎస్ బియ్యం వేలం

గజపతినగరం: స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలోగల ఎంఎల్ఎస్ పాయింట్‌లో ఈనెల 29న పీడీఎస్ బియ్యం వేలం వేయనున్నట్లు సీఎస్‌డీటీ రవిశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పట్టుబడిన 40 క్వింటాల ఒక కిలో బియ్యం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్టు చెప్పారు. ఆసక్తిగల పాటదారులు హాజరు కావాలని ఆయన కోరారు.

చంద్రబాబుతో ఎంపీలు



చంద్రబాబుకు ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

విజయనగరం (ఆంధ్రజ్యోతి): 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్‌డీఏ కూటమి భారీ మెజారిటీతో గెలిచి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వాన్ని స్థాపిస్తే మొక్కు చెల్లించుకుంటామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఇతర టీడీపీ నాయకులు దర్గాలో ప్రార్థించారు. ఆ మేరకు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ దర్గాలో శనివారం వారంతా దర్గాను దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరైన సీఎం చంద్రబాబును కలుసుకొని ప్రసాదం అందించారు.

PUBLIC NOTICE

Public are hereby informed that my client Sri Anumalisetty Ravi Kumar, Son of Late. A.Kameswararao, residing at OR-72,Panorama Hills, M/s.Sriram Properties, Law college Road, Yendada -530041 purchased land of an extent of Ac.1.91 cents in Gunkalam Village as more fully described below vide sale deed dated 06.10.2017 vide doc.no.4279/2017 Joint sub registrar, Vijayanagaram (west). The original of this sale deed was missing from the custody of my client and inspite of police report and diligent search the original could not be traced. Hence my client intends to deal with the property in future basing on the certified copy of the same.

Hence, if any member of the Public got any right, claim, objections of whatsoever nature over the below schedule property they shall come forward with their claims within one week from the date of this publication failing which it will be deemed that the lost document is beyond recovery and future transactions will be done basing on certified copy by my clients.

SCHEDULE

Land of an extent of Ac.1.91 cents in Gunkalam village and Panchayat, Vizianagaram west Sub Registrar, Vizianagaram Mandal and District in Survey Nos. below.

S. No.	Survey No.	Extents Cents
1	390/8	0.10
2	355/15	0.10
3	355/13	0.26
4	355/21	0.05.5
5	355/21	0.05.5
6	355/18	0.01
7	355/18	0.01
8	357/2	0.20
9	355/11	0.08.5
10	355/11	0.08.5
11	390/1	0.47
12	365/2	0.09
13	364/16	0.05
14	364/9	0.05
15	356/2	0.12
16	355/20	0.03
17	355/17	0.20
	Total Acres	1.91 cents

Full extent Hence no boundaries

I.SATYASAI RAM, Advocate
D.No.17-73,Prahladapuram,
Visakhapatnam-27.
Mobile No.9290781381

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి





బొండపల్లి: మొక్కలు నాటుతున్న మంత్రి కొండపల్లి, గరివిడి: కోడూరులో..

బొండపల్లి: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి, సంరక్షించేలా బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం బొండపల్లి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం ప్రవేశ పెట్టిన 4వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు వార్షికోత్సవాలు చేపట్టిందన్నారు. అనంతరం ప్రారంభానికి ఎదురుచూస్తున్న సమీకృత వసతి గృహ భవనాన్ని పరిశీలించారు. వినియోగంలోకి వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బి.బుచ్చిరాజు, చిరంజీవి, సర్పంచ్ మీసాల జానకిరావు, ఎంపీటీసీలు బి.బాలాజీ, పట్నాన శ్రీనివాసరావు, హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ● **దత్తిరాజేరు:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని అమ్మ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు సురేష్ అన్నారు. షికారుగంజి, విజయరాంపురం, రాజుల రామచంద్రపురం గ్రామాల్లోని పాఠశాలల వద్ద శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాజులరామచంద్రపురం పాఠశాల హెచ్ఎం జి.కృష్ణవేణి, ఇతర ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు సాయి, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు. ● **డెంకాడ:** పినతాడివాడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులతో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో ఆదినారాయణ, ఏఎంవో ప్రసాద్, సహాయ సీఎంవో రామారావు, సహాయ జీసీడీవో గాయిత్రి, ఏఎస్‌వో సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. ● **నెల్లిమర్ల:** శిక్షా సప్తాహ్‌లో భాగంగా కొండగుంపాం ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ● **గరివిడి:** ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గరివిడి ఎంఈవో పి.రామారావు కోరారు. కోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మొక్కలు నాటారు. సర్పంచ్ బూడి శ్రీరాములు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.